## నేడు ఎమ్మెల్యే గండ్ర ఆత్మీయ సమావేశాలు

శాయంపేట, అక్టోబర్ 25 : అసెంబ్లీ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా మండలంలోని పలు గ్రామాల్లో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి బీఆర్ఎస్ పార్టీ ముఖ్యనాయకులు, కార్యకర్తలతో గురువారం ఆత్మీయ సమావేశాల్లో పాల్గొంటారని ఎంపీపీ తిరుపతిరెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మనోహర్‌రెడ్డి తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం పార్టీ శ్రేణులను సిద్ధం చేయడంలో భాగంగా ఆత్మీయ సమావేశాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. నేడు ఉదయం 8గంటలకు నరసింహులపల్లిలో సమావేశం ప్రారంభమవుతుందన్నారు. అనంతరం గట్లకానిపర్తి, సూరంపేట, మాందారిపేట, గోవిందాపూర్ మధ్యాహ్నం పెద్దకోడెపాక, జోగంపల్లి, వసంతపూర్, గంగిరేణిగూడెం, సూర్యానాయక్ తండా, సాధనపల్లి, రాజుపల్లి, కాట్రపల్లి గ్రామాల్లో ఆత్మీయ సమావేశాలు జరుగుతాయని తెలిపారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## ఎమ్మెల్యే 'చల్లా' ప్రచార రథం సిద్ధం


సిద్ధమైన ప్రచార రథం

పరకాల, అక్టోబర్ 25 : పరకాల బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ప్రచార రథం సిద్ధమైంది. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా గ్రామగ్రామాన ప్రచారం నిర్వహించేందుకు బీఆర్ఎస్ ప్రచార రథాన్ని ప్రత్యేకంగా రూపొందించారు. సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్‌లతోపాటు స్థానిక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి చల్లా ధర్మారెడ్డి చిత్రాలతోపాటు బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు ప్రజలకు తెలిసే విధంగా రథాన్ని తీర్చిదిద్దారు.

## నిమజ్జనానికి తరలిన దుర్గామాత

శాయంపేట/ఆత్మకూరు,అక్టోబర్ 24 : శాయంపేట మండల కేంద్రంలో ఎస్టీటీ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత నిమజ్జనం బుధవారం రాత్రి ఘనంగా జరిగింది. అర్చకుడు సాయి బుధవారం అమ్మవారిని దుర్గామాతగా అలంకరించి పూజలు నిర్వహించారు. దుర్గామాత మాల ధరించిన స్వాములు మాల విరమణ చేశారు. పదో రోజు అమ్మవారికి సామల స్వప్న దంపతులు పులిహోర నైవేద్యాన్ని తయారు చేయించారు. అనంతరం శోభాయాత్రను ప్రారంభించారు. పుర వీధుల గుండా ఊరేగించి నిమజ్జనం చేశారు. ఆత్మకూరు మండల కేంద్రంలోని పోచమ్మ సెంటర్‌లో శ్రీ వేణుగోపాల స్వామి భజన మండలి ఆధ్వర్యంలో నిర్వహించిన శరన్నవరాత్రి ఉత్సవాలు ముగిశాయి. బుధవారం శోభాయాత్ర నిర్వహించి అమ్మవారిని నిమజ్జనం చేశారు. శాయంపేటలో విగ్రహ దాత సామల భిక్షపతి, యూత్ సభ్యులు నాగరాజు, తరుణ్‌గోపి, విష్ణు, నాగసాయి, శివ, అరవింద్, దిలీప్, గ్రామస్తులు పాల్గొన్నారు.


నూనె తయారీ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న సర్పంచ్ విష్ణువర్ధన్‌రెడ్డి

## 'మహిళలు స్వయం ఉపాధిలో రాణించాలి'

దామెర, అక్టోబర్ 25 : కోగిల్వాయిలో మహిళా వ్యవసాయదారుల ఎద్దుగానుగ నూనెల తయారీ కేంద్రాన్ని సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు గట్ల విష్ణువర్ధన్‌రెడ్డి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు కుటీర పరిశ్రమలను నెలకొల్పి ఆర్థికంగా ఎదగాలన్నారు. కుటీర పరిశ్రమల ఏర్పాటుకు ప్రభుత్వం అన్ని విధాలుగా ప్రోత్సహించి మహిళా సంక్షేమానికి కృషి చేస్తున్నదన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సంగనబోయిన మౌనికాకిరణ్, ఉపసర్పంచ్ గోల్కొండ సాంబయ్య, మండల కో-ఆప్షన్ సభ్యుడు సయ్యద్ అక్తర్, పీఏసీఎస్ డైరెక్టర్ గుండా చంద్రమోహన్, గుండా కీర్తి, వార్డు సభ్యులు గుండా రజనీ, పున్నం నాగరాజు, గడ్డం శ్రీను, నాయకులు కొండి జితేందర్‌రెడ్డి, జంగిలి నాగరాజు, గుండా మహేశ్, గుండా రవి పాల్గొన్నారు.

## గ్రామాల్లో పోలీసుల కవాతు

గీసుగొండ, అక్టోబర్ 25 : అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో మండల కేంద్రంతోపాటు ధర్మారం, మొగిలిచెర్ల, మనుగొండ సమస్యాత్మకమైన గ్రామాల్లో కేంద్ర బలగాలు బీఎస్ఎఫ్, గీసుగొండ పోలీసులు గ్రామాల్లో కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా మామునూర్ ఏసీపీ సతీశ్‌బాబు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలని సూచించారు. రౌడీషీటర్లు, బైండోవర్ అయిన వారు గొడవలకు వెళితే జైలుకు పంపుతామన్నారు. గీసుగొండ సీఐ రామకృష్ణ, బీఎస్ఎఫ్ ఎస్సైలు రాము, మదన్‌లాల్, గీసుగొండ ఎస్సైలు వెంకన్న, శ్వేత పాల్గొన్నారు.


కొమ్మాలలో మాట్లాడుతున్న మండల పార్టీ అధ్యక్షుడు వీరగోని రాజుకుమార్


జాన్‌పాకలో మాట్లాడుతున్న ఇన్‌చార్జి చింతం సదానందం

# 'చల్లా'ను లక్ష ఓట్ల మెజార్టీతో గెలిపించాలి

### బూత్ కమిటీల సమావేశంలో నాయకులు

గీసుగొండ, అక్టోబర్ 25 : నవంబర్ 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డిని లక్ష ఓట్ల మెజార్టీతో గెలిపించాలని మండలపార్టీ అధ్యక్షుడు వీరగోని రాజుకుమార్, జడ్పీటీసీ పోలీసు ధర్మారావు అన్నారు. మండలంలోని కొమ్మాల, విశ్వనాథపురం, నందనాయక్ తండా, సూర్యతండా, దస్రుతండా, అనంతారం, మచ్చాపురం హర్జ్యతండా గ్రామాల్లో బుధవారం జరిగిన బూత్ కమిటీల సమావేశాల్లో వారు పాల్గొని మాట్లాడారు. చల్లా ధర్మారెడ్డితోనే గ్రామాలు తండాలు అభివృద్ధి చెందాయన్నారు. పనిచేస్తున్న నాయకులను గెలిపించుకుందామన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తుందన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని వారు నాయకులను సూచించారు. గత పాలకుల హయాంలో ఎలా మోసపోయం, ఇప్పుడు మనకు వస్తున్న సంక్షేమ, అభివృద్ధి ఆనాడు ఎందుకు రాలేదో ప్రజలకు క్లుప్తంగా వివరించాలని ఆయన సూచించారు. కల్యాణలక్ష్మి, షాదీముబారక్, రైతుబంధు, రైతు భీమా, 24గంటల కరెంటు, ఇస్తున్నది ఏకైక తెలంగాణ ప్రభుత్వమన్నారు. కాంగ్రెస్ నాయకుల మాటలు నమ్మి మోసపోవద్దన్నారు. ధర్మారెడ్డి ప్రజల కోసం పనిచేస్తున్న నాయకుడన్నారు. గ్రామాల్లో అభివృద్ధి తప్ప గొడవలులేవన్నారు. ఆనాడు గీసుగొండలో గ్రామాల పరిస్థితి ఎలా ఉండేదో వారు వివరించారు. ప్రజలు బీఆర్ఎస్ ప్రభుత్వం వైపు ఉన్నారన్నారు. ధర్మారెడ్డి గెలుపు కోసం ప్రతి ఒక్కరూ సైనికుల్లా పనిచేయాలని ఆయన కార్యకర్తలను కోరారు.

### చల్లాతోనే విలీన గ్రామాల అభివృద్ధి

ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డితోనే విలీన గ్రామాలు అభివృద్ధి చెందాయని 15,16వ డివిజన్ బూత్ కమిటీల ఇన్‌చార్జి చింతం సదానందం అన్నారు. 16వ డివిజన్ జాన్‌పాకలో జరిగిన బూత్ కమిటీల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ధర్మారెడ్డి గెలుపు ఖాయమైందని, లక్ష ఓట్ల మెజార్టీ కోసం పనిచేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో కార్పొరేటర్ ఆకులపల్లి మనోహర్, డీసీసీబీ డైరెక్టర్ దొంగల రమేశ్, ఆర్‌బీఎస్ మండల కోఆర్డినేటర్ వీరాటి లింగారెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు వీరాటి కవిత, అంకతి నాగేశ్వర్‌రావు. బాధావాత్ అమ్మి, వాంకుడోత్ రజిత, కేలోత్ సరోజ, మక్కెన అశ్విని, బొడకుంట్ల ప్రకాశ్, అంగోత్ కవిత, ఎలుకుర్తి సర్పంచ్ పూండ్రు జైపాల్‌రెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు శిరిశె శ్రీకాంత్, మండల పార్టీ కార్యదర్శి చల్లా వేణుగోపాల్‌రెడ్డి, సమన్వయ కమిటీ సభ్యులు డోలి చిన్ని, గోనె మల్లారెడ్డి, జక్కు మురళి, వివిధ గ్రామల పార్టీ అధ్యక్షులు గుగులోత్ రాజు, భూక్యా వీరేందర్, మోతీలాల్, రాజుకుమార్, వీరన్న, వెంకటేశ్వర్లు, నాయకులు బాలరాజు, రవీందర్‌రెడ్డి, నర్సింగం, చిన్న, మహబూబ్‌నాయక్, నర్సమ్మ, భిక్షపతి, తిరుపతి, ఉపేందర్, చంద్రారెడ్డి, రవీందర్‌రెడ్డి, భద్రు, రాజు పాల్గొన్నారు.

## 'చల్లా' గెలుపునకు కృషి చేయాలి

పరకాల, అక్టోబర్ 25 : రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి గెలుపునకు బీఆర్ఎస్ శ్రేణులు కృషి చేయాలని 18వ వార్డు కౌన్సిలర్ ఏకు రాజు పిలుపునిచ్చారు. పట్టణంలోని వార్డు పరిధిలోని 46వ బూత్ పరిధిలో ఎన్నికల సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటర్ లిస్టును పరిశీలించారు. అనంతరం రాజు మాట్లాడుతూ బూత్ పరిధిలోని ఇన్‌చార్జీలు ప్రతి ఓటరు వద్దకు వెళ్లి బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వివరించాలన్నారు. బీఆర్ఎస్ గెలుపు ఆవశ్యకతను వివరించి చల్లా ధర్మారెడ్డి గెలుపు కోసం కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో ఏకు రఘుపతి, శ్రీనివాస్, రవి, బీఆర్ఎస్ వార్డు ముఖ్యనాయకులు తదితరులు పాల్గొన్నారు.


బూత్ కమిటీ మీటింగ్‌లో మాట్లాడుతున్న 18వ వార్డు కౌన్సిలర్ ఏకు రాజు

## బీఆర్ఎస్ బూత్ కమిటీల ఏర్పాటు


సమావేశంలో పాల్గొన్న సమన్వయ సమితి సభ్యులు

నడికూడ, అక్టోబర్ 25 : మండలంలోని వెంకటేశ్వర్లపల్లి, నార్లాపూర్, చర్లపల్లి, చౌటుపర్తి గ్రామాల బీఆర్ఎస్ గ్రామ కమిటీల అధ్యక్షతన బుధవారం నిర్వహించిన ముఖ్యకార్యకర్తల స మావేశంలో బీఆర్ఎస్ బూత్ కమిటీలను ఏర్పా టు చేసినట్లు పార్టీ సమన్వయ సమితి సభ్యులు తెలిపారు. గ్రామాల వారీగా కన్వీనర్, కో కన్వీనర్‌ల వివరాలు వెంకటేశ్వర్ల పల్లిలో వరుసగా ఎరుకల తిరుపతి, వంగ సురేశ్, మందోటి రాజు, కొ డారి అమరేందర్, నార్లాపూర్‌లో కొమురవెల్లి స దానందం, బండ వాసు, ఈర్ల సాగర్, మచ్చ తి రుపతి, చర్లపల్లిలో అమ్మ కొమురయ్య, మాడుగుల అమృతరెడ్డి, దావు రాజిరెడ్డి, నీలం కుమారస్వామి, సురుగుల కుమారస్వామి, శనిగరపు కృష్ణంరాజు, చౌటుపర్తిలో వేల్పుల రమేశ్, బో యిని పాపిరెడ్డి, దుప్పటి ఉపేందర్, గూడెం స్వా మిలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో ఎమ్మెల్యే చ ల్లా ధర్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండ ల అధ్యక్షుడు దురిశెట్టి చంద్రమౌళి, ప్రధాన కార్యదర్శి నందికొండ గణపతిరెడ్డి, నందికొండ జయపాల్ రెడ్డి, మచ్చ రవీందర్, కోడెపాక కరుణాకర్, తిప్పర్తి సాంబశివారెడ్డి, చందా కుమారస్వామి, భీముడి నాగిరెడ్డి, పర్నెం తిరుపతి, బొల్లె భిక్షపతి, శీలం దేవేందర్, గోల్కొండ సదానందం, మండల యూత్ అధ్యక్షుడు బొల్లారం అనిల్, ఏఎంసీ డైరెక్టర్ పోచంపల్లి రఘుపతి, తిప్పర్తి ప్రశాంత్ రెడ్డి, దోమ పవన్, బీఆర్ఎస్ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## 'బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం'

శాయంపేట, అక్టోబర్ 25 : బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంగుల మనోహర్‌రెడ్డి అన్నారు. మండలంలోని కొత్తగట్టుసింగారంలో బుధవారం నిర్వహించిన లోకలబోయిన శాంతమ్మ దశదినకర్మ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. సర్పంచ్ పెంబర్తి సంతోషామల్లేశ్, గ్రామ శాఖ అధ్యక్షుడు సాంబయ్య, నాయకులు సదాశివరెడ్డి, రామ్మూర్తి, మొగిలి పాల్గొన్నారు.

## చల్లా హ్యాట్రిక్ విజయం ఖాయం

### బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు చందుపట్ల తిరుపతిరెడ్డి

పరకాల, అక్టోబర్ 25 : రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో పరకాలలో ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి హ్యాట్రిక్ విజయం ఖాయమని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, మాజీ ఎంపీటీసీ చందుపట్ల తిరుపతిరెడ్డి అన్నారు. పట్టణంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పాలనలో పరకాల అన్ని విధాలుగా అభివృద్ధి సాధించిందన్నారు. పరకాల రూపురేఖలను మార్చిన ఘనత ఎమ్మెల్యే చల్లా ధరర్మారెడ్డికే దక్కుతుందన్నారు. ఉమ్మడి పాలకుల హయాంలో పరకాల అభివృద్ధికి నోచుకోలేదన్నారు. తరలిపోయిన రెవెన్యూ డివిజన్‌ను స్వరాష్ట్రంలో ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ప్రత్యేక కృషితో తిరిగి సాధించుకున్నామని తెలిపారు. పరకాలలో నలువైపులా సెంట్రల్ లైటింగ్, అధునాతన పాలనాభవనాలు, వంద పడుకల ఆసుపత్రితో అన్ని విధాలుగా అభివృద్ధి చెందిందన్నారు. రానున్న ఎన్నికల్లో స్థానిక ప్రజలు తిరిగి బీఆర్ఎస్‌కే పట్టంకడుతారని, చల్లా గెలుపు ఖాయమన్నారు. చల్లా ధర్మారెడ్డిపై పోటీ చేసేందుకు విపక్షాలకు అభ్యర్థులే కరువయ్యారని ఎద్దేవా చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు దామ అనిల్, తంగలపెల్లి సత్యమూర్తి, జువ్వాజీ రాజు, శౌకత్ పాల్గొన్నారు.


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న తిరుపతిరెడ్డి